తెలంగాణ ఉద్యమానికి కీలక మలుపు ఎల్బీనగర్

విశ్వంభర, ఎల్బీనగర్ : తెలంగాణ ఉద్యమానికి కీలక మలుపు ఎల్బీనగర్ నియోజకవర్గం అని, ఉద్యమ సమయంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో అమోఘమని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ డా. కాచం సత్యనారాయణ అన్నారు.తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విలేకరులకు సన్మాన కార్యక్రమాన్ని ఎల్బీనగర్ లోని శ్రీకాంత్ చారి విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాచం సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఆంధ్ర పత్రికల యజమాన్యాలు తెలంగాణ విలేకరులను ఇబ్బందులకు గురిచేసిన ఎంతో ధైర్యంతో మేము చేసే కార్యక్రమాలను ప్రజలకు తెలిసేలా చేరవేయడంలో వారీ పాత్ర గణనీయమని తెలిపారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విలేకరులను సన్మానించుకోవడం గొప్ప విషయమని తెలిపారు.శ్రీకాంతాచారి ఆత్మార్పణ తర్వాతనే తెలంగాణ ఆకాంక్ష బలంగా మారడంతో అప్పటి కేంద్రంలోని ప్రభుత్వం చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై ప్రకటన చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం నాయకులు పల్లె వినయ్ కుమార్, కె.వి రంగారెడ్డి, బీరెల్లి వెంకట్ రెడ్డి, కూర రమేష్, కొత్త రవికుమార్, కాచం సాయి, తెలంగాణ యూనినాఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి యు డబ్ల్యూ జే, ఐజేయు) రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ మేకల సత్యనారాయణ, నేషనల్ కౌన్సిల్ మెంబర్ ప్రవీణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ మొగిలి నరసింహ, స్టేట్ కౌన్సిల్ మెంబర్ జాల కిషన్, మాజీ అధ్యక్షుడు ఉప్పు సత్యనారాయణ,తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం జిల్లా సహాయ కార్యదర్శి పల్లె వెంకన్న, ఎల్ బి నగర్ అధ్యక్షులు చిత్రం సైదులు, టీఎంజ్ జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్, నాయకులు లింగ స్వామి, సురేష్, సీనియర్ పాత్రికేయులు కటకం సుభాష్, శ్యామ్, బచ్చు శ్రీనివాస్, వీరు, ముత్యాలు, రాజు, అశోక్ గౌడ్, మహేష్, దుర్గయ్య, భగవంత రావు, తెలంగాణ వెంకన్న, గిరి, ప్రవీణ్, శ్రీకాంత్ యాదవ్, సతీష్ యాదవ్, మల్లేష్, ఫోటోగ్రాఫర్ జర్నలిస్టులు సుభాష్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.